క్లుప్తంగా

ఉగాదిలోగా గార్లపహాడ్ మండలం

కోయిల్‌కొండ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మండలంలోని గార్లపహాడ్‌ను ఉగాది పండుగలోగా మండల కేంద్రంగా చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జయనగర్‌తండా, దమాయపల్లి, గార్లపహాడ్, అభంగపట్నం, కనాయపల్లి, గంగ్యానాయక్‌తాండ గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని ప్రతి గ్రామానికి సాగునీరు తీసుకవచ్చి గ్రామాలను సస్యశ్యామలం చేస్తానన్నారు. అదేవిధంగా శేర్‌పల్లి గ్రామాన్ని గ్రామపంచాయతీగా చేస్తానన్నారు. జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, సర్పంచులు కృష్ణయ్య, ఆంజనేయులు, మాధవి, నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

గండీడ్: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఎంపీఓ శంకర్‌నాయక్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వెన్నాచేడ్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సౌకర్యాలు కల్పించేలా ఆయా గ్రామాల బీఎల్‌ఓలు చూసుకోవాలని తెలిపారు. సరిత, రామేశ్వరమ్మ, విజయమ్మ, కార్యదర్శి ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

గండీడ్: త్వరలో జరగబోయే ఎన్నికలను గ్రామాల్లో శాంతియుతంగా నిర్వహించేందుకు పార్టీల కతీతంగా అందరూ సహకరించాలని ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పెంటయ్యనాయక్, కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు ప్రభునాయక్, టీడీపీ అధ్యక్షుడు చంద్రయ్య, ఎస్‌ఐ సురేష్, తహసీల్దార్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు

నవాబుపేట: మండల పరిధిలోని కొల్లూర్ గ్రామ పరిధిలోని సత్రోనిపల్లితండాలో శుక్రవారం బంగారు మైసమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. కొల్లూర్ గ్రామంతో పాటు గిరిజన తండాలు పెద్ద ఎత్తున బోనాలు, శకటాలతో ఉత్సవాల్లో పాల్గొన్నారు. సర్పంచ్ సౌజన్య, రఘు, ఎంపీటీసీ తులసీరాం నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌నాయక్, ఉప సర్పంచ్ నర్సింహచారీ, మాజీ సర్పంచ్ యాదమ్మ, రాజు, రఘు, వాసు, సేవ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఫిర్యాదు...

బాలానగర్: పట్టా భూమిలో సమాధులను తవ్వుతున్నారని మండల పరిధిలోని హేమాజీపూర్ రైతులు శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. తాము ఎంతో కాలం నుంచి మృతిచెందిన తమ వారికి అక్కడే అంత్యక్రియలు చేసేవారమని అన్నారు. కానీ నూతనంగా కొనుగోలు చేసిన కొందరు అక్కడకు వచ్చి గొడవలకు దిగుతున్నారని.. ఇతర రైతులకు ఇబ్బందులు తీసుకువస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.

సరస్వతీ దేవిగా అమ్మవారు


అమిస్తాపూర్ సాక్షి గణపతి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు


దేవరకద్రలోని వాసవీ ఆలయంలో ..

సాక్షి నెట్‌వర్క్: శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ఘనంగా కొనసాగుతున్నాయి. పాలమూరు పట్టణంలో వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బ్రాహ్మణవాడీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని సరస్వతిదేవి రూపంలో అలంకరించి కుంకుమార్చనలు, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం హంస వాహనం మీద అమ్మవారి పల్లకీ సేవ నిర్వహించారు. అదే విధంగా శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం, వీరన్నపేటలోని చౌడేశ్వరి దేవాలయం, ద్వారకామాయి బాబా మందిరం, గణేష్‌నగర్‌లో శ్రీషిరిడీసాయిబా మందిరం, శ్రీనివాసకాలనీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీరాజరాజేశ్వరి మందిరాల్లో వైభవంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దేవరకద్ర మండలంలోని లక్ష్మీపల్లిలో దుర్గాదేవి శుక్రవారం లక్ష్మీదేవి అలంకారంలో పూజలు అందుకున్నారు

జడ్చర్లలో శుక్రవారం అమ్మవారిని సరస్వతీ మాతగా అలంకరించి పూజించారు. అన్ని మండపాలు, ఆలయాల్లోనూ సామూహిక అక్షరాభ్యాసం చేపట్టారు. శ్రీగిరిక్షేత్రం అష్టలక్ష్మి ఆలయంలో 7వరోజు చండీహోమం నిర్వహించారు. ఆచార్య కృష్ణస్వామి నేతృత్వంలో శుక్రవారం బుక్కనారాయణ చంద్రకళ, బుక్క చెన్నయ్య సులోచన, బుక్క నర్సింహులు అలివేల దంపతులు హోమంలో పాల్గొన్నారు.

చిన్నచింతకుంటలో దుర్గామాత శుక్రవారం సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. వేడుకల్లో భోగం భాస్కర్, గంజి బాలరాజు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలుచేశారు.

నవాబుపేట మండల కేంద్రంలోని శివాలయంలో మఠం రామేశ్వరయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన, రుద్ర హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పర్వతాపూర్ మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి పూజలు చేశారు.

దేవరకద్ర పట్టణంలోని పోచమ్మ దేవాలయం వద్ద ప్రతిష్టించిన దుర్గామాతను శుక్రవారం సరస్వతీదేవిగా అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. అదేవిధంగా దేవరకద్రలోని వాసవీమాతను శుక్రవారం సరస్వతిదేవిగా అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమార్చన, సహస్రలలితా పారాయణం, పల్లకీసేవను ఘనంగా నిర్వహించారు. దేవరకద్రలోని దళితవాడలో ప్రతిష్టించిన దుర్గామాతకు ఆయా వాడల్లోని ప్రజలు ఘనంగా పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు.

భూత్పూర్ పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, అమిస్తాపూర్‌లో శ్రీ సాక్షి గణపతి దేవాలయంలో అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించి పూజలు చేశారు. గ్రామానికి చెందిన భక్తులు హోమం నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

జిల్లాకేంద్రంలో పలుచోట్ల దుర్గామాత పూజల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


నవాబుపేట శివాలయంలో కుంకుమార్చన


చిన్నచింతకుంటలో..


జడ్చర్లలో చండీహోమం


దేవరకద్రలో..


జడ్చర్ల వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో..

కాంగ్రెస్ నాయకుల ప్రచారం


ప్రచారం చేస్తున్న నాయకులు

సాక్షినెట్‌వర్క్ : అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు.

కాంగ్రెస్ విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మాజీ ఎంపీపీ శాంతీబాయి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడారు. గాధిర్యాల్, నంచర్లగేట్ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాములు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట మండలంలోని వివిధ గ్రామాలల్లో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ముమ్మరంగా ప్రచారం చేశారు.

కాంగ్రెస్ వేసే ప్రతీ అడుగు ప్రజా సంక్షేమం కోసమేనని మహబూబ్‌నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ అన్నారు. అంబట్‌పల్లిలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిరిగిరి మురళీ, బాలకృష్ణ, శ్రీశైలం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు అన్నారు. శుక్రవారం కొకుంట్ల మండల కేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఆంజనేయులు, నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

వెన్నాచెడ్‌లో పరిగి మాజీ ఎమ్మెల్యే సతీమణి ఉమారెడ్డి శుక్రవారం పర్యటించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు వివరించారు. మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

భూత్పూర్ : మండలంలోని కొత్త మొల్గర గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కృష్ణయ్య తండ్రి రామన్న అనారోగ్యంతో మృతిచెందాడు. విషయాన్ని తెలుసుకున్న మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కొత్త మొల్గరలో కృష్ణయ్యను పరామర్శించారు. అనంతరం ఆర్థికసాయం అందించారు. మండల మాజీ అధ్యక్షుడు వెంకట్ నర్సింహారెడ్డి ఉన్నారు.

మట్టితవ్వితే చర్యలు

బాలానగర్: అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు జరిపితే చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం గంగదారిపల్లి కుంటలోపు తండా సమీపంలో మట్టిని తరలించి ఫిల్టర్లతో కృత్రిమ ఇసుక తయారు చేసి అమ్మకాలు చేస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో ఆర్‌ఐ రాజేశ్వరి, పోలీసులతో కలిసి తనిఖీ చేశారు. మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

కలశం ఏర్పాటు



రాజాపూర్: రాయపల్లిలో శుక్రవారం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొప్పెరిబచ్చిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కిష్టారం మల్లేష్‌గౌడ్‌ల సహకారంతో దుర్గామాత ఆలయ గోపురంపై కలశం ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ గంగాధర్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూ..చిత్తుల బొమ్మ


జిల్లాకేంద్రంలో అమ్మవారి వేషాధారణలతో చిన్నారులు


అడ్డాకులలో ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలోనే పూలను కొలిచే పండుగ బతుకమ్మ అని ట్రాన్స్‌కో ఇన్‌చార్జ్ ఎస్ఈ ప్రభాకర్‌అన్నారు. శుక్రవారం స్థానిక విద్యుత్ భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మలను మహిళ ఉద్యోగులు అందంగా అలంకరించారు. చిత్తూ చిత్తుల బొమ్మ అంటూ ఉద్యోగులు ఆడిపాడారు. డీఈలు చంద్రమౌళి, శివరామ్, ఏడీఈ అనంతయ్య, ఏఈలు,మహిళ ఉద్యోగులు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటేలా కొనసాగుతున్నాయి. శుక్రవారం పట్టణంలోని వాసవికన్యకాపరమేశ్వరి ఆలయం, సాయినగర్ సకలదేవతల ఆలయం, లక్ష్మీవెంకటేశ్వర కాలని, సరస్వతినగర్, బంగారుమైసమ్మ దేవాలయం, హౌజింగ్‌బోర్డుకాలని, శ్రీనివాసనగర్ కాలనీల్లోనూ పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు.

అడ్డాకుల: మండల కేంద్రంలోని సంత బజారులో శుక్రవారం రాత్రి బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి బతుకమ్మలను తెచ్చిన మహిళలతో కలిసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జయన్నగౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు ఉన్నారు.

పాలమూరు: పాలమూరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేయడం ఆకట్టుకుంది. కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. డైరెక్టర్ రమేష్, సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.


జిల్లా కేంద్రం మోతీనగర్‌లో..


జిల్లాకేంద్రం విద్యుత్‌భవన్‌లో బతుకమ్మలు ఆడుతున్న మహిళా ఉద్యోగులు

నియంత పాలనకు చరమగీతం పాడుదాం


పార్టీలో చేరిన వారితో అనిరుధ్‌రెడ్డి

నవాబుపేట: లోకిరేవుకు చెందిన వివిధ పార్టీల నాయకులు శుక్రవారం పీసీసీ ప్రధానకార్యదర్శి అనిరుధ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ స్వార్థ రాజకీయాలకు ప్రజలు బలైపోయారని అందుకే ఈ ఎన్నికలలో ప్రజలు మార్పు కోరుతున్నారని వివరించారు. నియంత పాలనకు చరమగీతం పాడుదామన్నారు. మండల అధ్యక్షుడు రాంచందర్, మల్లేష్‌యాదవ్, నరేష్, మాదవులు, వెంకటేష్, నర్సింహులు తదితరులు ఉన్నారు.

రాహుల్‌గాంధీని విమర్శించే అర్హత లేదు

స్టేషన్ మహబూబ్‌నగర్: రాహుల్‌గాంధీని విమర్శించే అర్హత కేటీఆర్, ఇతర బీఆర్‌ఎస్ నాయకులకు లేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఇస్తే పార్టీని విలీనం చేస్తానని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే కుటుంబపాలనకు పరిమితమయ్యారని ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం రాహుల్‌గాంధీది అని గుర్తుచేశారు. ఆ కుటుంబం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అజ్మత్‌అలీ, రాములుయాదవ్, ఫహీం, ఫక్రు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి


బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల: సీఎం కేసీఆర్ బహిరంగ సభ విజయవంతం అయ్యిందని.. అభివృద్ధి ఆయనతోనే సాధ్యమని.. ప్రజలు సైతం ఆయననే నమ్ముతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం సభతో ప్రతిపక్షాలకు ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. భారీగా జనం హాజరయ్యారని తెలిపారు. జడ్చర్లను ఎంతగానో అభివృద్ధి చేశామని వివరించారు. ఇతర పార్టీల్లో చేరికలు బోగస్ అన్నారు. పర్యటనపై ఇతర నాయకులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక 2వ వార్డు, చెన్నారెడ్డి పల్లికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు.

నవాబుపేట: జీవనదులకే నడక నేర్పి కరువు నేలను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని జడ్చర్ల ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. నవాబుపేట మండలం కారూర్‌లో శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరగా, గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య, బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చెన్నయ్య పాల్గొన్నారు.

జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం


ప్రచారం చేస్తున్న నాయకులు

సాక్షినెట్‌వర్క్ : గిరిజనులకు రాజ్యాధికారం ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి మంజుల అన్నారు. శుక్రవారం మండలంలోని కోర్లవంపు తండా, ఏకులగట్టు తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. పర్దిపూరంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోట రాము ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

దేవరకద్ర మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు జట్టి నర్సింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వెంకటాయపల్లి, బల్సుపల్లి, పెద్దరాజమూర్లలోనూ ప్రచారం జోరుగా సాగింది. సక్కరి అంజనేయులు, రంగయ్యగౌడ్, రవీందర్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలు


రాయపల్లిలో నీరు లేక ఎండుతున్న వరిపొలం

రాజాపూర్: చేతికొచ్చిన పంటలు ఎండిపోతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రాజాపూర్ మండలంలోని రాయపల్లి, కుచ్చర్‌కల్ తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసుచేసుకున్న వరి పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. సకాలంలో వర్షాలు కురవక ఇప్పటికే దెబ్బతిన్న పంటలను.. వ్యవసాయ బోర్ల ద్వారా అయినా కాపాడుకుందామంటే కరెంటు కష్టాలతో అవస్థలు తప్పడం లేదని వాపోతున్నారు. రాత్రి నాలుగు గంటలు, పగలు ఐదుగంటలు మాత్రమే కరెంటు వస్తుండడంతో సాగు చేసుకున్న పంటలకు నీరు సరిపోవడం లేదని చెబుతున్నారు. దీనికి తోడు.. ఒక్కో గ్రామంలో ఒక ట్రాన్స్‌ఫార్మర్ కింద 25 మోటార్లు ఉండటంతో అధిక లోడ్ పడుతోందని.. దీంతో ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురవుతున్నాయని అంటున్నారు. ఇటీవల రాయపల్లికి చెందిన రైతు మాధవరెడ్డి తాను 13 ఎకరాలు వరిసాగు చేశానని.. మోటారు సక్రమంగా నడవక పోవడంతో రెండు ఎకరాలు పూర్తిగా ఎండిపోయిందని.. విషయాన్ని గ్రామస్తులతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాగా 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కింద 24 వ్యవసాయ మోటార్లు ఉండటంతో లోడ్ అధికంగా ఉందని వెంటనే అధికారులు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేశారు. నిబంధనల ప్రకారం 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌కి 4 లేక 5 మోటార్లు మాత్రమే ఉండాలని . అధికంగా ఉండటంతో సమస్య తలెత్తుతున్నదని అధికారులు అంటున్నారు.

సమస్యను పరిష్కరించాం

రాయపల్లిలో కరెంట్ సమస్య ఉంది అని మా దృష్టికి వచ్చిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అదనంగా 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశాం. మరో ఆరు డీడీలు రైతులు కడితే అదనంగా మరో 25 ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడానికి వీలవుతుందని తెలిపాం. కరెంట్ సరఫరా విషయంలో మా వద్ద సమస్యలేదు. ఇన్‌కమింగ్ పోయినప్పుడే సమస్య ఏర్పడుతుంది. – సుధా, ఏఈ రాజాపూర్

అప్పుచేసి సాగు చేశా...

పొలాన్ని కౌలుకు తీసుకుని 13 ఎకరాలు వరి పంట సాగు చేశా. రూ. మూడున్నర లక్షలకు పైగా అప్పుచేసి సాగు చేస్తే కరెంటు సక్రమంగా రాకపోవడంతో రెండు ఎకరాలు పూర్తిగా ఎండిపోయింది. రెండు తడులైతే.. పంట చేతికొస్తది. కరెంటు సమస్యతో మోటారు సక్రమంగా నడవక పంట కళ్లముందే ఎండిపోతున్నది. మా బాధలు ఎవరికీ చెప్పాలో అర్థకావడం లేదు.

– మాధవరెడ్డి, రైతు రాయపల్లి

ఆశలు వదులుకున్నా

సాగుచేసిన పంట కళ్లముందే ఎండిపోతుంటే చూడలేకపోతున్న. మడిమడికి కాల్వ తీసి తడుపుదామంటే కరెంటు సమస్య. పొలానికి సరిగా నీరు పారడం లేదు. దీంతో పంటపై ఆశలు వదులుకున్న. మాకు ఎవరూ అండగా నిలవడం లేదు.

– మల్లేష్‌గౌడ్, రైతు రాయపల్లి

ఆధార్ అప్‌డేట్ కోసం అవస్థలు


నవాబుపేటలో ఆధార్ అప్‌డేట్ కోసం కార్డుల కవర్లు క్యూలో పెట్టి వేచి ఉన్న ప్రజలు

నవాబుపేట: అన్నింటికీ ఆధారం ఆధార్ కార్డు అంటూ అధికారులు చెబుతుండటంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ అప్‌డేట్ చేయించుకోవడం కోసం కేంద్రాల వద్ద పడిగాపులుకాస్తున్నారు. శుక్రవారం ఒక్కసారిగా భారీగా అప్‌డేట్ కోసం వచ్చిన వారు లైన్‌లో ఎక్కువసేపు వేచి ఉండలేక తమ కార్డులను క్యూలైన్‌లో పెట్టి అలసట తీర్చుకున్నారు. మండల కేంద్రంలోని ఆధార్ సెంటర్ వద్ద కార్డుల కవర్లు క్యూలో పెట్టి వేచి ఉన్నారు. కాగా మండలానికి ఒకే సెంటర్ ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అంటున్నారు.

క్లుప్తంగా

ఉగాదిలోగా గార్లపహాడ్ మండలం

కోయిల్‌కొండ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మండలంలోని గార్లపహాడ్‌ను ఉగాది పండుగలోగా మండల కేంద్రంగా చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జయనగర్‌తండా, దమాయపల్లి, గార్లపహాడ్, అభంగపట్నం, కనాయపల్లి, గంగ్యానాయక్‌తాండ గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని ప్రతి గ్రామానికి సాగునీరు తీసుకవచ్చి గ్రామాలను సస్యశ్యామలం చేస్తానన్నారు. అదేవిధంగా శేర్‌పల్లి గ్రామాన్ని గ్రామపంచాయతీగా చేస్తానన్నారు. జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, సర్పంచులు కృష్ణయ్య, ఆంజనేయులు, మాధవి, నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

గండీడ్: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఎంపీఓ శంకర్‌నాయక్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వెన్నాచేడ్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సౌకర్యాలు కల్పించేలా ఆయా గ్రామాల బీఎల్‌ఓలు చూసుకోవాలని తెలిపారు. సరిత, రామేశ్వరమ్మ, విజయమ్మ, కార్యదర్శి ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

గండీడ్: త్వరలో జరగబోయే ఎన్నికలను గ్రామాల్లో శాంతియుతంగా నిర్వహించేందుకు పార్టీల కతీతంగా అందరూ సహకరించాలని ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పెంటయ్యానాయక్, కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు ప్రభునాయక్, టీడీపీ అధ్యక్షుడు చంద్రయ్య, ఎస్‌ఐ సురేష్, తహసీల్దార్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు

నవాబుపేట: మండల పరిధిలోని కొల్లూర్ గ్రామ పరిధిలోని సత్రోనిపల్లితండాలో శుక్రవారం బంగారు మైసమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. కొల్లూర్ గ్రామంతో పాటు గిరిజన తండాలు పెద్ద ఎత్తున బోనాలు, శకటాలతో ఉత్సవాల్లో పాల్గొన్నారు. సర్పంచ్ సౌజన్య, రఘు, ఎంపీటీసీ తులసీరాం నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌నాయక్, ఉప సర్పంచ్ నర్సింహచారీ, మాజీ సర్పంచ్ యాదమ్మ, రాజు, రఘు, వాసు, సేవ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఫిర్యాదు...

బాలానగర్: పట్టా భూమిలో సమాధులను తవ్వుతున్నారని మండల పరిధిలోని హేమాజీపూర్ రైతులు శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. తాము ఎంతో కాలం నుంచి మృతిచెందిన తమ వారికి అక్కడే అంత్యక్రియలు చేసేవారమని అన్నారు. కానీ నూతనంగా కొనుగోలు చేసిన కొందరు అక్కడకు వచ్చి గొడవలకు దిగుతున్నారని.. ఇతర రైతులకు ఇబ్బందులు తీసుకువస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.

సరస్వతీ దేవిగా అమ్మవారు



అమిస్తాపూర్ సాక్షి గణపతి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు



దేవరకద్రలోని వాసవీ ఆలయంలో ..



పూజల్లో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



నవాబుపేట శివాలయంలో కుంకుమార్చన



చిన్నచింతకుంటలో..



జడ్చర్లలో చండీహోమం

సాక్షి నెట్‌వర్క్: శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ఘనంగా కొనసాగుతున్నాయి. పాలమూరు పట్టణంలో వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బ్రాహ్మణవాడీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని సరస్వతిదేవి రూపంలో అలంకరించి కుంకుమార్చనలు, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం హంస వాహనం మీద అమ్మవారి పల్లకీ సేవ నిర్వహించారు. అదే విధంగా శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం, వీరన్నపేటలోని చౌడేశ్వరి దేవాలయం, ద్వారకామాయి బాబా మందిరం, గణేష్‌నగర్‌లో శ్రీషిరిడీసాయిబాబా మందిరం, శ్రీనివాసకాలనీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీరాజరాజేశ్వరి మందిరాల్లో వైభవంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దేవరకద్ర మండలంలోని లక్ష్మీపల్లిలో దుర్గాదేవి శుక్రవారం లక్ష్మీదేవి అలంకారంలో పూజలు అందుకున్నారు
జడ్చర్లలో శుక్రవారం అమ్మవారిని సరస్వతీ మాతగా అలంకరించి పూజించారు. అన్ని మండపాలు, ఆలయాల్లోనూ సామూహిక అక్షరాభ్యాసం చేపట్టారు. శ్రీగిరిక్షేత్రం అష్టలక్ష్మి ఆలయంలో 7వరోజు చండీహోమం నిర్వహించారు. ఆచార్య కృష్ణస్వామి నేతృత్వంలో శుక్రవారం బుక్కనారాయణ చంద్రకళ, బుక్క చెన్నయ్య సులోచన, బుక్క నర్సింహులు అలివేల దంపతులు హోమంలో పాల్గొన్నారు.
చిన్నచింతకుంటలో దుర్గామాత శుక్రవారం సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. వేడుకల్లో భోగం భాస్కర్, గంజి బాలరాజు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలుచేశారు.
నవాబుపేట మండల కేంద్రంలోని శివాలయంలో మఠం రామేశ్వరయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన, రుద్ర హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పర్వతాపూర్ మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి పూజలు చేశారు.
దేవరకద్ర పట్టణంలోని పోచమ్మ దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాతను శుక్రవారం సరస్వతీదేవిగా అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. అదేవిధంగా దేవరకద్రలోని వాసవీమాతను శుక్రవారం సరస్వతిదేవిగా అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమార్చన, సహస్రలలితా పారాయణం, పల్లకీసేవను ఘనంగా నిర్వహించారు. దేవరకద్రలోని దళితవాడలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు ఆయా వాడల్లోని ప్రజలు ఘనంగా పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు.
భూత్పూర్ పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, అమిస్తాపూర్‌లో శ్రీ సాక్షి గణపతి దేవాలయంలో అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించి పూజలు చేశారు. గ్రామానికి చెందిన భక్తులు హోమం నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.
జిల్లాకేంద్రంలో పలుచోట్ల దుర్గామాత పూజల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



దేవరకద్రలో..



జడ్చర్ల వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో..

కాంగ్రెస్ నాయకుల ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

సాక్షినెట్‌వర్క్ : అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు.
కాంగ్రెస్ విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మాజీ ఎంపీపీ శాంతీబాయి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడారు. గాధిర్యాల్, నంచర్లగేట్ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. టీపీసీసీ అర్గనైజింగ్ కార్యదర్శి రాములు పాల్గొన్నారు.
చిన్నచింతకుంట మండలంలోని వివిధ గ్రామాలల్లో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ముమ్మరంగా ప్రచారం చేశారు.
కాంగ్రెస్ వేసే ప్రతీ అడుగు ప్రజా సంక్షేమం కోసమేనని మహబూబ్‌నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ అన్నారు. అంబట్‌పల్లిలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిరిగిరి మురళి, బాలకృష్ణ, శ్రీశైలం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.
కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు అన్నారు. శుక్రవారం కౌకుంట్ల మండల కేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఆంజనేయులు, నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.
వెన్నాచెడ్‌లో పరిగి మాజీ ఎమ్మెల్యే సతీమణి ఉమారెడ్డి శుక్రవారం పర్యటించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు వివరించారు. మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

భూత్పూర్ : మండలంలోని కొత్త మొల్గర గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కృష్ణయ్య తండ్రి రామన్న అనారోగ్యంతో మృతిచెందాడు. విషయాన్ని తెలుసుకున్న మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కొత్త మొల్గరలో కృష్ణయ్యను పరామర్శించారు. అనంతరం ఆర్థికసాయం అందించారు. మండల మాజీ అధ్యక్షుడు వెంకట్ నర్సింహారెడ్డి ఉన్నారు.

మట్టితవ్వితే చర్యలు

బాలానగర్: అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు జరిపితే చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం గంగదారిపల్లి కుంటలోపు తండా సమీపంలో మట్టిని తరలించి ఫిల్టర్లతో కృత్రిమ ఇసుక తయారు చేసి అమ్మకాలు చేస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో ఆర్‌ఐ రాజేశ్వరి, పోలీసులతో కలిసి తనిఖీ చేశారు. మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

కలశం ఏర్పాటు



రాజాపూర్: రాయపల్లిలో శుక్రవారం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొప్పెరిబచ్చిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కిష్టారం మల్లేష్‌గౌడ్‌ల సహకారంతో దుర్గామాత ఆలయ గోపురంపై కలశం ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ గంగాధర్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నియంత పాలనకు చరమగీతం పాడుదాం



పార్టీలో చేరిన వారితో అనిరుధ్‌రెడ్డి

నవాబుపేట: లోకిరేవుకు చెందిన వివిధ పార్టీల నాయకులు శుక్రవారం పీసీసీ ప్రధానకార్యదర్శి అనిరుధ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ స్వార్థ రాజకీయాలకు ప్రజలు బలైపోయారని అందుకే ఈ ఎన్నికలలో ప్రజలు మార్పు కోరుతున్నారని వివరించారు. నియంత పాలనకు చరమగీతం పాడుదామన్నారు. మండల అధ్యక్షుడు రాంచందర్, మల్లేష్‌యాదవ్, నరేష్, మాదవులు, వెంకటేష్, నర్సింహులు తదితరులు ఉన్నారు.

రాహుల్‌గాంధీని విమర్శించే అర్హత లేదు

స్టేషన్ మహబూబ్‌నగర్: రాహుల్‌గాంధీని విమర్శించే అర్హత కేటీఆర్, ఇతర బీఆర్‌ఎస్ నాయకులకు లేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఇస్తే పార్టీని విలీనం చేస్తానని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే కుటుంబపాలనకు పరిమితమయ్యారని ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం రాహుల్‌గాంధీది అని గుర్తుచేశారు. ఆ కుటుంబం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అజ్మత్‌అలీ, రాములుయాదవ్, ఫహీం, ఫక్రు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల: సీఎం కేసీఆర్ బహిరంగ సభ విజయవంతం అయ్యిందని.. అభివృద్ధి ఆయనతోనే సాధ్యమని.. ప్రజలు సైతం ఆయననే నమ్ముతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం సభతో ప్రతిపక్షాలకు ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. భారీగా జనం హాజరయ్యారని తెలిపారు. జడ్చర్లను ఎంతగానో అభివృద్ధి చేశామని వివరించారు. ఇతర పార్టీల్లో చేరికలు బోగస్ అన్నారు. పర్యటనపై ఇతర నాయకులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక 2వ వార్డు, చెన్నారెడ్డి పల్లికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు.

నవాబుపేట: జీవనదులకే నడక నేర్పి కరువు నేలను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని జడ్చర్ల ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. నవాబుపేట మండలం కారూర్‌లో శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరగా, గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య, బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చెన్నయ్య పాల్గొన్నారు.

జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

సాక్షినెట్‌వర్క్ : గిరిజనులకు రాజ్యాధికారం ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి మంజుల అన్నారు. శుక్రవారం మండలంలోని కోర్లవంపు తండా, ఏకులగట్టు తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. పర్దిపూరంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోట రాము ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.
దేవరకద్ర మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు జట్టి నర్సింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.
వెంకటాయపల్లి, బల్సుపల్లి, పెద్దరాజమూర్‌లలోనూ ప్రచారం జోరుగా సాగింది. సక్కరి అంజనేయులు, రంగయ్యగౌడ్, రవీందర్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలు



రాయపల్లిలో నీరు లేక ఎండుతున్న వరిపొలం

రాజాపూర్: చేతికొచ్చిన పంటలు ఎండిపోతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రాజాపూర్ మండలంలోని రాయపల్లి, కుచ్చర్‌కల్ తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసుచేసుకున్న వరి పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. సకాలంలో వర్షాలు కురవక ఇప్పటికే దెబ్బతిన్న పంటలను.. వ్యవసాయ బోర్ల ద్వారా అయినా కాపాడుకుందామంటే కరెంటు కష్టాలతో అవస్థలు తప్పడం లేదని వాపోతున్నారు. రాత్రి నాలుగు గంటలు, పగలు ఐదుగంటలు మాత్రమే కరెంటు వస్తుండడంతో సాగు చేసుకున్న పంటలకు నీరు సరిపోవడం లేదని చెబుతున్నారు. దీనికి తోడు.. ఒక్కో గ్రామంలో ఒక ట్రాన్స్‌ఫార్మర్ కింద 25 మోటార్లు ఉండటంతో అధిక లోడ్ పడుతోందని.. దీంతో ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురవుతున్నాయని అంటున్నారు. ఇటీవల రాయపల్లికి చెందిన రైతు మాధవరెడ్డి తాను 13 ఎకరాలు వరిసాగు చేశానని.. మోటారు సక్రమంగా నడవక పోవడంతో రెండు ఎకరాలు పూర్తిగా ఎండిపోయిందని.. విషయాన్ని గ్రామస్తులతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాగా 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కింద 24 వ్యవసాయ మోటార్లు ఉండటంతో లోడ్ అధికంగా ఉందని వెంటనే అధికారులు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేశారు. నిబంధనల ప్రకారం 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌కి 4 లేక 5 మోటార్లు మాత్రమే ఉండాలని . అధికంగా ఉండటంతో సమస్య తలెత్తుతున్నదని అధికారులు అంటున్నారు.

సమస్యను పరిష్కరించాం

రాయపల్లిలో కరెంట్ సమస్య ఉంది అని మా దృష్టికి వచ్చిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అదనంగా 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశాం. మరో ఆరు డీడీలు రైతులు కడితే అదనంగా మరో 25 ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడానికి వీలవుతుందని తెలిపాం. కరెంట్ సరఫరా విషయంలో మా వద్ద సమస్యలేదు. ఇన్‌కమింగ్ పోయినప్పుడే సమస్య ఏర్పడుతుంది. - సుధ, ఏఈ రాజాపూర్

అప్పుచేసి సాగు చేశా...

పొలాన్ని కౌలుకు తీసుకుని 13 ఎకరాలు వరి పంట సాగు చేశా. రూ. మూడున్నర లక్షలకు పైగా అప్పుచేసి సాగు చేస్తే కరెంటు సక్రమంగా రాకపోవడంతో రెండు ఎకరాలు పూర్తిగా ఎండిపోయింది. రెండు తడులైతే.. పంట చేతికొస్తది. కరెంటు సమస్యతో మోటారు సక్రమంగా నడవక పంట కళ్లముందే ఎండిపోతున్నది. మా బాధలు ఎవరికీ చెప్పాలో అర్థకావడం లేదు.
- మాధవరెడ్డి, రైతు రాయపల్లి

ఆశలు వదులుకున్నా

సాగుచేసిన పంట కళ్లముందే ఎండిపోతుంటే చూడలేకపోతున్న. మడిమడికి కాల్వ తీసి తడుపుదామంటే కరెంటు సమస్య. పొలానికి సరిగా నీరు పారడం లేదు. దీంతో పంటపై ఆశలు వదులుకున్న. మాకు ఎవరూ అండగా నిలవడం లేదు.
- మల్లేష్‌గౌడ్, రైతు రాయపల్లి

చిత్తూ..చిత్తుల బొమ్మ



జిల్లాకేంద్రంలో అమ్మవారి వేషాధారణలతో చిన్నారులు



అడ్డాకులలో ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలోనే పూలను కొలిచే పండుగ బతుకమ్మ అని ట్రాన్స్‌కో ఇన్‌చార్జ్ ఎస్‌ఈ ప్రభాకర్‌అన్నారు. శుక్రవారం స్థానిక విద్యుత్ భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మలను మహిళ ఉద్యోగులు అందంగా అలంకరించారు. చిత్తూ చిత్తుల బొమ్మ అంటూ ఉద్యోగులు ఆడిపాడారు. డీఈలు చంద్రమౌళి, శివరామ్, ఏడీఈ అనంతయ్య, ఏఈలు,మహిళ ఉద్యోగులు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.
జడ్చర్ల టౌన్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటేలా కొనసాగుతున్నాయి. శుక్రవారం పట్టణంలోని వాసవికన్యకాపరమేశ్వరి ఆలయం, సాయినగర్ సకలదేవతల ఆలయం, లక్ష్మీవెంకటేశ్వర కాలని, సరస్వతినగర్, బంగారుమైసమ్మ దేవాలయం, హౌజింగ్‌బోర్డుకాలని, శ్రీనివాసగర్ కాలనీల్లోనూ పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు.
అడ్డాకుల: మండల కేంద్రంలోని సంత బజారులో శుక్రవారం రాత్రి బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి బతుకమ్మలను తెచ్చిన మహిళలతో కలిసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జయన్నగౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు ఉన్నారు.
పాలమూరు: పాలమూరు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేయడం ఆకట్టుకుంది. కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. డైరెక్టర్ రమేష్, సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, ఇతర వైద్యులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రం మోతీనగర్‌లో..



జిల్లాకేంద్రం విద్యుత్‌భవన్‌లో బతుకమ్మలు ఆడుతున్న మహిళా ఉద్యోగులు

ఆధార్ అప్‌డేట్ కోసం అవస్థలు



నవాబుపేటలో ఆధార్ అప్‌డేట్ కోసం కార్డుల కవర్లు క్యూలో పెట్టి వేచి ఉన్న ప్రజలు

నవాబుపేట: అన్నింటికీ ఆధారం ఆధార్ కార్డు అంటూ అధికారులు చెబుతుండటంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ అప్‌డేట్ చేయించుకోవడం కోసం కేంద్రాల వద్ద పడిగాపులుకాస్తున్నారు. శుక్రవారం ఒక్కసారిగా భారీగా అప్‌డేట్ కోసం వచ్చిన వారు లైన్‌లో ఎక్కువసేపు వేచి ఉండలేక తమ కార్డులను క్యూలైన్‌లో పెట్టి అలసట తీర్చుకున్నారు. మండల కేంద్రంలోని ఆధార్ సెంటర్ వద్ద కార్డుల కవర్లు క్యూలో పెట్టి వేచి ఉన్నారు. కాగా మండలానికి ఒకే సెంటర్ ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అంటున్నారు.